Estd. 1930.

8 పేజీలు అణా:

"Zamin Ryot", Nellore.

A National Kisan Weekly.

R. No. M. 3152.

# జమీన్ రైతు

సంపుటం 13
సంచిక 12

శుక్రవారము : నెల్లూరు : 20—3—42

నెల్లూరు వెంకట్రామానాయుడు.
సంపాదకుడు:

# ఉగాది

## పంచాంగం...

—మొదలి రామకృష్ణ సిద్ధాన్తిగారు

★

### ఫల సంగ్రహము.

ఈసంవత్సర ఫలము వలన ధనము, వర్షము, సస్యములు విచిత్రవైఖరిగ వృద్ధిపొందును. అధిక వర్షములు గలవు. ఆదాయమధికము. నానా విధ సస్యములు ఫలించెను.

నవనాయకులలో రాజు ధాన్యాధిపతి, అర్ఘాధిపతి. రసాధిపతులు కుజ - రవి - శనుల వలన రాజవిద్వరము - ధాన్యనాశనము, ధరల హెచ్చుతగ్గులు రసవస్తునాశము కనుబడుచుండును.

మంత్రి - సేనాపతి సస్యనాధుడు, మేఘనాథుడు నీరసనాథుడు, చం - చం - గు - చ గురువు లగుటవలన మంత్రి సేనాపతులు అనుకూలురుగ నుందురు. మేఘాధిపతిచంద్రుడు కావున వర్షము కలదు. నీరస సస్యనాథుండు గురువు కావున నీరస వస్తువులు సస్యము చక్కగా ఫలించును. (లభించును)

రాజమంత్రులు తామస రాజసులు. ధాన్యనాథుండును తామసుండు, నీరసేశుండు, సాత్వికుండు. కావున రాజస తామస ప్రాధాన్యతగల సంవత్సరమిదిగనుండును. పాపులకు 4 అధికారములు. శుభులకు 5 అధికారములున్నవి. చంద్రునకధికార గౌరవముకలదు. అందుచేత రాజసముగ ప్రపంచయాత్ర గడచెను.

వర్ష సస్యవిషయములందు ఎక్కువ దోషము లేదు.

### గ్రహసంచార ఫలము.

చైత్రమాసమున (మార్చి 17 మొ॥ ఏప్రెలు 15 వరకు) గు-శ, కుజులు వృషరాశి సంచారము. కావున నీమాసములో ప్రపంచములో భయానక దృశ్యము లనేకములు కలుగవచ్చును. వైశాఖమున (15 ఏప్రెలు మొ॥ 15 మే వరకు) గు-శలు వృషసంచారము ఈసంచార కాలమున్నా. శుభదము కాదు. చైత్రసమమే.

అధిజ్యేష్ఠమందు. ర-శనులు వృషసంచారము. కు-గు మిథునసంచారము. అనుకూలముగనుండదు.

గురు మిథునరాశి. (7-10-42 వరకు) ఫలము. కలహములు, యుద్ధములు, భయము, ఈతిబాధ, సస్యభయము. భాద్రపద బహుళములో గురుగతి విచారము, శనివక్రము - ఈకాలమున ఆజ్ఞా తిరస్కారము. మొదలగు అవినీతికార్యములు.

శని కృత్తికా రోహిణుల సంచారమున కొన్ని దేశములకు, ప్రభువులకు, సస్యమునకు, హానికరముగ నుండును.

నవనాయక ఫలములందు విశేషదోష ...వ దడు. కాని, గురు శని కుజసంచారము. వీరి గు... యోగము ప్రతికూలముగ మన్నవి. అన్నింటిలోగము

నింబపూర్గ శీరాంతము, 1943 ఆఖరువరకు ధరలకు నిలుకడ యుండదు. రాజకీయభయము, దుష్టజన భయము, వ్యాధిపీడనము, మొదలగు దేశోపద్రవములు ప్రపంచములోనుండును. సస్యానుకూల వృష్టికాక, అధికముగగూడ కొన్నిచోట్ల కలుగును.

ధనార్జనము పెరుగును. పశుజననష్టము విశేషముగ నుండును.

### జగల్లగ్న ఫలము.

12-4-42 ది సాయంత్రము 9 గంటలకు రవి మేష ప్రవేశము. తత్కాలమందు కన్యాలగ్నము ఈకాలములో ప్రవేశలగ్నాన్నవమమందు గు. కు, శనులు వృషభమున నున్నవారు. రవ్యష్టమము, శుక్రషష్ఠము లగ్నేశ బుధుండు సప్తమమునీచ, ఈసంవిధానము లోకకళ్యాణహేతువుగ కాన్పించదు. కు, గు. శ సంబంధము దోషమే. బుధనీచ శుక్రషష్ట మట్టిదియే. రవ్యష్టమం కష్టకారియే. కావున, జగత్కాలమంత సుముఖముగ నుండదు. ప్రజానీకమునకు ప్రభుత్వములకు కష్టములు కలుగవచ్చును.

వీనిమధ్యలో అనుకూలముగ గోచరించునవి రెండుకలవు. లగ్నమునకు గురు చంద్రదృష్టి, లగ్నేశునకు చంద్రసంబంధము. లగ్నేశునిదృష్టి లగ్నమునకు. ఇవి శుభదాయకములు.

కావునలోకమందు ధర్మము కొంతనిలుచును. రాజాజ్ఞయును పాలితమగును. సస్య, పశు, ప్రజానీకములు చెడినను బాగుపడును. లేక కొలదిగ క్రమకలుగును.

ఈచెప్పినఫలము జగద్విషయమే, కాని, ఒక దేశమును ఉద్దేశించినదికాదు. కావున, మన దేశమునకిదియని, నిర్ధారణ చేసికొనరాదు.

శ్లో॥ సంకీర్ణనం వితను తే పితృదేవసాక్షాం తా
సాబ్దవాసరది శై రథకోర్ధ్వగంయుత్. సర్వం
క్వచిత్ క్వచి దుపైత్యుపసర్వమేకం
జ్యోతిః పరందికరువస్త్వమితాంక్రియంవ॥

## చిత్రభాను—

—సోమయాజుల వెంకటశేషయ్య.

❋

చిత్రవిచిత్ర ఘట్టములం
తెలివచ్చిన చిత్రభాను! నీ
మిత్రులు భారతీహితులు
ప్రీతినొసంగెదు స్వాగతంబు నీ
పత్రముచెచ్చుచున్న యది
పద్యసుమాంజలి స్వీకరించి సం
వత్సరకాలమైన సుఖ
సంతతి కూర్పవె, భారతావనికి॥

## —స్వాగతం—

రావోయి రావోయి
రాజవాసంత!
రిగులు కమ్మనిపూల
నగలు తొగిమోయ

తళుకు పూవులమాటి
తిమిరావులమట్టి
వలరేడు నీపొంత
నలరి కొలువంగ

రావోయి రావోయి
రాజవాసంత!

ఋతురాజ నీరాక
రోయి రోయని చాటు
మకరందు మేళాలు
మోయ తీయని బరువు

రావోయి రావోయి
రాజవాసంత!

తెలిమబ్బుతునక నీ
లాకాశమున గ్రమ్మ
వెలిసి, విమల బాలు
తొలుక తొల్కరి తీప

రావోయి రావోయి
రాజవాసంత!

కనలు తేనెలు హాయి
కిసల యూనల రక్తి
పెగులు ప్రేమ ధనస్సు
ప్రణయ పోరతులంది

రావోయి రావోయి
రాజవాసంత!
రిగులు కమ్మనిపూల
నగలు తొగిమోయ!

—ధరణికోట శ్రీరాం.

★

అతిథియంకిర రక్తసిక్తాననమున
సింహపురిద్వారమున ప్రవేశించి నమ్ము
భయముగొల్పిన ఓ "చిత్రభాను"తల్లి!
స్వాగతంబిదగాని వేగ శాంతిలొందు
మన్నదమ్మలుబద్య యీ కిన్నమేల?
వక్యతమునూర్పవే కరుణార్ద్రమతిని.

—రామానాయుడు.

## శ్రీ రమణగీతా పంచకము

హౌణకా కనకమ్మ

●

కలవృలోన వాన గురిపినరీతి, జ్ఞా
నార్తులగుచు వచ్చు నట్టిజనుల
ఆత్మకృష్ణనీర్చ యమృతదానము సేయు
పరమ గురుడవనుచు భజనచేతు.

విస్తరంగమైన నీరధివలె జగ
ద్వ్యాప్తిలేని నేదవేద్యమైన
చిత్స్వరూపమేది చెందుదురో జ్ఞాను
లట్టి తత్త్వమీవ యనుచుగొలుతు.

వాక్కులే చిదాత్మవచియింప లేక
మానమూని వెతకి మరలిపోవు
ముక్తి పరుకెరుంగ శక్తిలే కరిమాత్మ
నట్టితత్త్వమీవ యనుచుగొలుతు.

అతులమైన ఏ చిదానందసాగర
మ్మందు లోకజాలమడగిపోవు
వలలుగాగనట్టి యద్భుత పరబ్రహ్మ
తత్త్వమీవుగా సతమ్ముగొలుతు.

మోక్షపదవి లేక మల్లకములలేదు
చిత్తలయము మోక్షసిద్ధుండు
బ్రహ్మవేత్తలట్టి పరమార్థమెరిగిన
దివ్యమూర్తి రమణదేవుగొలుతు.

## సూక్తులు.

"విద్యార్థులకు రాజకీయాలువలదు"
—రాజాజీ.

"భిన్నత్వంపోయి ఏకత్వం ప్రత్యక్షమవలెను"
—సర్ అక్బర్ హైదరీ.

"ఇష్టాములో పరిమితి సహనమున్నది"
—సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.

"కాంగ్రెస్సులో చీలికలు లేవు కేమా కాంగ్రెస్సును వీడలేదు"
—గాంధీజీ

"సైనికశిక్షణ, పారిశ్రామికా భివృద్ధి కీవ ముఖ్యావసరములు"
—సావర్కారు.

"రాజ్య భారము వహించుగల సంస్థ కాంగ్రెసే"
—కాశేశ్వరరావు.

"భవిష్యత్తును గురించి మనకు గొప్పవిశ్వాసమున్నది"
—రూజ్ వెల్టు.

"ఫాసిజం నిర్మూలనం భారతీయులలక్ష్యం కావాలి"
—ఎం. ఎన్. రాయ్.

"సామ్రాజ్యాన్ని చేజిక్కించుకున్నవారి నిక్కమైన బ్రిటిషువారు కీర్తితోలేరనుకొంటున్నారు"
—సర్ ప్రకాశ్ శ్రీకృష్ణ.

# ఆంధ్రదేశంలో రంగాగారికి అపూర్వ స్వాగతం.

నెల్లూరు

మద్రాసునుండి రంగాగారు 14 తేది యెక్స్‌ప్రెస్‌లో నెల్లూరులోజరుగు రాష్ట్రీ కార్యవర్గ సమావేశానికి విచ్చేసిరి. దారిలో ఘనముగు స్వాగతము నొసంగిరి.

నెల్లూరులో స్టేషన్ వద్ద గోపాలురెడ్డిగారును, జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారును, జిల్లారైతు సంఘాధ్యక్ష కార్యదర్శులును, జి. లక్ష్మీనారాయణగారును, విద్యార్థి సంఘమువారును, జిల్లా కాంగ్రేసు కార్యదర్శియు, మున్నగు ప్రముఖులు స్టేషనువద్ద స్వాగతమిచ్చిరి. అనేక పుష్పమాలలు రంగాగారి కంఠము నలంకరించెను.

సాయంత్రం వర్తిరద్ద పెద్ద బ్రహ్మాండమైన సభజరిగింది బాలిరెడ్డిగారి అధ్యక్షత క్రింద.

కావలి

15 తేది ఉదయం 7 గం॥లకు నెల్లూరునుండి బెజవాడ ప్యాసింజరులో రంగాగారు, బాలిరెడ్డిగారు మున్నగువెళ్ళు కావలి ప్రయాణం. స్టేషను వద్ద కావలితాలూకా రైతు మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు మున్నగు తాలూకా ప్రముఖులు స్టేషను వద్ద స్వాగతమిచ్చి జలదంకికి తీసుకపోయిరి. కావలినుండి శ్రీ గోపాలురెడ్డి గారు ప్రభృతులు జలదంకివచ్చిరి. మధ్యాహ్నం 3 గం॥లకు తాలూకా రైతుమహాసభలో రంగాగారి ఉపన్యాసం సాగింది.

నిడుబ్రోలు.

16 తేది ఉదయం 9 గం॥కు పూరీ ప్యాసింజరులో రంగాగారు నిడుబ్రోలులో దిగారు. ఓ! ఆదెక్కడి జనం, ఆదెక్కడి ఉత్సాహం, ఆదెక్కడి కోలాహలం, ఆదెక్కడి అపూర్వ స్వాగతం. నేల యీనినట్లు ప్రజాసముద్రం పొంగిపోయింది. స్టేషనులో అపూర్వదృశ్యం. ఊరేగింపుతో ఫూల్లోకి వచ్చారు. 11 గం॥కు రామానీడు విద్యాలయంలో మహాసభ జరిగింది మద్దిరెడ్డి సుబ్బారెడ్డిగారి అధ్యక్షత క్రింద. గుంటూరుజిల్లా రైతుసంఘం, బాపట్లతాలూకా రైతుసంఘం, చేనేత పారిశ్రామికసంఘాల తరఫున స్వాగత పత్రాలు సమర్పించబడెను. అన్నిటికి రంగాగారు సముచితరీతి ప్రత్యుత్తరమిస్తు ఉపన్యసించారు.

సాయంత్రం 4 గం॥కు హైస్కూలులో విద్యార్థిసంఘ ఆధ్వర్యాన బ్రహ్మాండమైన సభ జరిగింది సాంబశివరావుగారి అధ్యక్షత క్రింద. విద్యార్థి, పారస్పరిక సంఘాల పక్షాన రంగాగారికి స్వాగతపత్రముల సమర్పించిరి. హెడ్‌మాస్టరుగారు తమ చిన్నతనము నాటి విషయాల స్మరణకు దెచ్చిరి. రంగాగారు ఉచితరీతి ప్రత్యుత్తరమిచ్చిరి. అభినవ వేమన ఏటుకూరు వెంకటనర్సయ్యగారి "గోస్తనీఫల మధుద్రవ గోష్ఠిరసాయనాలను" మరిపించే కమ్మని పద్యరచనను కూడా శ్రావ్యంగా చదివారు.

*

ఈ రంగా స్వాగతంలో, సర్వ శుభ గ్రహముల ఏకాదశస్థానంలో చేరి యావద్భారత రైతునాయకుడైన రంగాగారి శుభాగమనాన్ని గలిగించిన వసంతలక్ష్మి నవకసిత పద మాధుర్యంతో స్వాగతపత్రాన్ని చదివింది కోకిలకంఠంతో.

*

చిత్రభానూ! నీవేమి శుభోదయాన్ని కల్గిస్తావో భారత రైతాంగానికి? —మా. వి.

# మాడుగుల కొండజాతుల ఉద్యమం

మాసవారీసభ, ఠక్కరుబాబాగారి సంచారము

ఇదంతా శర్మగారి కృషి.

ఈనెల 9, 10 తేదులలో మాడుగులవద్ద మాడుగుల ఏజన్సీ కొండజాతివారి మాసవారీ సమావేశము జరిగెను. షుమారు 350 మంది స్త్రీలు పురుషులు 30 మగాణాలనుండి ప్రతినిధులుగా వచ్చిరి. వచ్చినవారిలో 280 మంది మాలువదుకువారు గలరు. మాలువదుటకు ప్రతిజ్ఞలుజరిగి బహుమానములు యివ్వబడెను. కొండజాతివారిలో విద్యాప్రచారముచేసి ఆరోగ్యాలుగా తీయుటకు యేర్పాటు చేయుడమైనది. సంఘసేవకుడు సాముకాటుచే మరణించిన శ్రీ రామరాజుగారి జ్ఞాపకార్థము వనస్థ గ్రామములో పాఠశాలను స్థాపించుటకు తీర్మానించిరి. ఈ సంఘకృషి ఫలితంగా 8 నుండి పదకొండు, ధనమునకు లీజు చేసేవారు యేర్పడ్డారు. మాడుగుల ఏజన్సీప్రాంతంలో షుమారు 2000 మంది మాలువదుకుకున్నారు. ఇదంతయు ఆంధ్రరాష్ట్రీ జమీన్ రైతు సంఘంవారి ఆధ్వర్యమున తివిధ్యకులు శ్రీ కళ్యాణపుగడ వెంకటేశ్వర శర్మగారి కృషిచే జరిగిన సంఘసేవ.

### శ్రీ ఠక్కరుబాబాగారి ప్రోగ్రాం

16.3.42 పలాసా, 17.3.42 నుండి 20.3.42 వరకు అరకు, 21.3.42, 22.3.42 కృష్ణదేవిపేట లేక చింతపల్లి, 23.3.42 తా॥ గో॥ జిల్లాకు పోదురు.

# కందుల ఓబులరెడ్డిగారి అరెస్టు.

కర్నూలుజిల్లా రైతుసంఘాధ్యక్షులును, నాటి జిల్లాకాంగ్రెసు అధ్యక్షులును, ఆంధ్రదేశ రైతు రక్షణ కమిటీ సెక్రెటరీయున్నూ, ఆంధ్రరాష్ట్రీ రైతుసంఘ సంయుక్త కార్యదర్శిగారున్నూ అయిన కందుల ఓబులరెడ్డి, బి.ఏ. గారిని దేశరక్షణ చట్టంక్రింద 16 తేదిని నాగార్జునపురంలో అరెస్టు చేసిరి. 17 తేది గిద్దలూరులో కేసు విచారణ.

—జ. వి.

### లేగుంటపాడు.

మానవ్యాములవారికి "పురిమేగవల్లికి తిను తేలబట్టె" ఎత్తారు.

పెత్తనదారు కొంచెం గొమక్కువాన్నా చివరకు నెల్లూరు అనాథశరణాలయానికి 64 సేర్ల బియ్యమిచ్చారు. —జ. వి.


విడుదల :: 4-4-42




తారాగణము : పూర్ణిమ - పద్మావతి - మిత్రవింద - రత్నం - విజయకుమారి - కాకినాడరత్నం - కస్తూరి - భీమరావు - కటుంబశాస్త్రి - గోపాలరావు - రంగస్వామి - నటేశయ్య - ఇంకా అనేక కళోపాసకులు.

డిస్ట్రిబ్యూటర్లు :
సెలెక్టు పిక్చర్సు సర్క్యూట్,
బెంగుళూరు - బెజవాడ,
సెలెక్టు థియేటర్సు - కింగ్సువే, హైదరాబాదు, దక్కన్


Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore